

ప్రతిభ పురస్కారాన్ని అందుకుంటున్న...


# వైఎస్‌ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 10 జూన్ 2025


## రేపు న్యూఢిల్లీ రైలుకు పచ్చ జెండా వూపి ప్రారంభించనున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

### దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్ఓ వెల్లడి



రాజంపేట అర్బన్, జూన్ 9 ప్రభాతవార్త

తిరుపతి నిజాముద్దీన్ (ఢిల్లీ) ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలును బుధవారం రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాజంపేటలో జెండా ఊపి ప్రారంభిస్తారని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య సమాచార అధికారి ఎ.శ్రీధర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. తిరుపతిలో తెల్లవారుజామున 5. 51 కి బయలుదేరి రాజంపేటకు 6. 38 నిమిషాలకు చేరుతుందని తెలిపారు. రెండు నిమిషాలు రాజంపేటలో అగుతుందని చెప్పారు. 6.40 కి బయలుదేరి కడపకు వెళుతుందన్నారు.

# యోగాతోనే శారీరక, మానసిక సమతుల్యత సాధ్యం



ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి ,జగన్మోహన్రాజు ,సబ్ కలెక్టర్, అడిషనల్ ఎస్పీ



అన్నమయ్య సన్నిధిలో అబ్బురపరిచిన బాలిక



యోగాసనాలు వేస్తున్న ప్రజలు

రాజంపేట అర్బన్, జూన్9 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈనెల 21న ప్రపంచ వ్యాప్తంగా ఆమోదించబడిందంటే అందుకు కారణం యోగాకు ఉన్న ప్రత్యేక ప్రాధాన్యత, ఆవశ్యకత ఎంతో అర్థం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. ప్రతినిత్యం యోగ సాధన చేస్తే అంతకు మించిన ఆరోగ్యం మరొకటి ఉండబోదని స్పష్టం చేశారు. ముఖ్యంగా శారీరిక ,మానసిక ఆరోగ్య సమతుల్యత సాధ్యమని పేర్కొన్నారు. సోమవారం పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుని థీమ్ పార్కు బోయినపల్లిలో యోగా ఆంధ్ర కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నేతృతంలో జరిగిన ఈ కార్యక్రమం అన్నమాచార్యుల వారి 617 వ జయంతిని పురస్కరించుకొని 617 మందితో తాళ్లపాక లో ఘనంగా నిర్వహించి తొలి తెలుగు వాగ్గేయకారునికి ఘన నివాళులర్పించారు. తన సంకీర్తన వైభవాన్ని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామికి 32వేల సంకీర్తనలు రచించి అంకితం ఇచ్చిన అన్నమయ్యకు నివాళిగా జిల్లా వ్యాప్తంగా 32000 మందితో యోగాసనాలు వేయించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే.. శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో పరిణితి చెందేలా ఉన్నతమైన జీవితం వైపు అడుగులు వేసే విధంగా మనకు ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. ఇక్కడ వేసిన ఆసనాలను మరొక నెల రోజులపాటు అభ్యాసం చేస్తూ దానిని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరి ఆరోగ్య ఆంధ్ర సాధ్యమవుతుందన్నారు. యోగ ఆంధ్ర కార్యక్రమం విజయవంతంలో భాగస్వాములైన వారందరికీ కూడా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా మొదట ఉదయం ఆరున్నర గంటలకు ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అన్నమాచార్య కీర్తనలను పాడి అలరించారు. రాజంపేట హైదర్ నగర్ కు చెందిన మహిజ వేసిన యోగాసనాలు అందరిని అబ్బురపరిచాయి. అనంతరం యోగా గురువు రంగనాథరెడ్డి యోగ కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో వివిధ రకాల యోగ ఆసనాలు వేయించి ధ్యానం, ప్రతిజ్ఞలతో యోగా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రాజు , బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, రాజంపేట సబ్ కలెక్టర్ నైడియా దేవి, రాజంపేట అడిషనల్ ఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, డి ఆర్ డి ఏ పి డి సత్యనారాయణ, డ్వామా పీడీ వెంకటరత్నం, పిఆర్, ఆర్అండ్బి, విద్యుత్ శాఖ ఎస్ఈలు దయాకర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ సహదేవరెడ్డి, డిఎంహెచ్ఓ ఉషశ్రీ, పశుసంవర్ధక శాఖ అధికారి, రాజంపేట మండలం ప్రత్యేక అధికారి గురు ప్రకాష్, రాజంపేట తహసిల్దార్ పీర్ మున్నీ, ఎంపీడీవో వరప్రసాదరావు, మండల అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## చోరీ కేసుల్లో ఇద్దరు నిందితులు అరెస్టు

### జిల్లా అదనపు ఎస్పీ మనోజ్ హెగ్డే





పట్టుబడిన నీతులతో ఏ ఎస్ పి, సీఐ, పోలీస్ సిబ్బంది

పీలేరు జూన్ 9 ప్రభాతవార్త :

పీలేరు పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల్లో ఇండ్లలో చోరీలకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పి మనోజ్ హెగ్డే తెలిపారు. సోమవారం పీలేరు పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏ.ఎస్.పి మాట్లాడుతూ జిల్లాలోని మదనపల్లి మండలం, చీకలగుట్టకు చెందిన కావడి సోమ శేఖర్ (29), పీలేరు మండలం, ఎర్రగుంటపల్లి కి చెందిన జరుపుల మణిగండన్ (27) ఇరువురూ వేర్వేరుగా పలు కేసుల్లో నిందితులుగా జైలుకు వెళ్లి వచ్చిన పాత ఖైదీలని, వీరు రాత్రిళ్లలో ఇండ్లలో చోరీకి పాల్పడడం అలవాటు చేసుకున్నారని అన్నారు. వీరిరువురూ పీలేరు టౌన్, మండల పరిధిలో సుమారు మూడు ఇండ్లలో, కలికిరి టౌన్, మండల పరిధిలో రెండు ఇండ్లలోను, అలాగే మదనపల్లి టౌన్ లో రెండు ఇండ్లలో చోరీకి పాల్పడినట్లు చెప్పారు. వీరు సోమవారం పీలేరు పట్టణ శివారులోని చిత్తూరు రోడ్డులో ఉన్న ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఉండగా పీలేరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. నిందితుల నుంచి 75 గ్రాముల బంగారు నగలు, 226 గ్రాముల వెండి నగలు, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. సమావేశంలో సి ఐ పి. యుగంధర్, ఎస్సై లోకేష్, సిబ్బంది శ్రీనివాసులు, రాదాకృష్ణ, ఉపేంద్ర, జగదీశ్, తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు.

## సముచిత స్థానం కల్పిస్తాం

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు భరోసా



రాజంపేట అర్బన్, జూన్ 9 ప్రభాతవార్త

అనాదిగా రాజంపేట నియోజకవర్గంలో బలిజ సామాజిక వర్గం తెలుగుదేశం పార్టీ వెంటే ఉందని, భవిష్యత్తులో కూడా అలాగే వుంటామని,కాదంటే సముచిత స్థానం కల్పించాలని స్పష్టమైన భరోసా ఇవ్వాలని ఆ సామాజిక వర్గానికి చెందిన నేతలు స్పష్టం చేశారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో బలిజ సామాజిక వర్గ నేతల ఆత్మీయ సమావేశంలో జగన్మోహన్ రాజు పాల్గొన్నారు. టిడిపి బలోపేతానికి గెలుపుకు నిరంతరం చేస్తామని వారు పేర్కొన్నారు. తమకు ప్రాధాన్యత ఇస్తున్న పార్టీకే మద్దతు ఇస్తామని తేల్చి చెప్పారు.భవిష్యత్తులో కూడా తమకు ఇలాగే మద్దతు అందించాలని జగన్మోహన్ రాజును కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపిలో బలిజలకు సముచిత స్థానం లభిస్తుందని, బలిజ సామాజిక వర్గానికి చెందిన సామాన్య కార్యకర్తలకు కూడా మంచి పదవులు ఇస్తూ గౌరవప్రదమైన హోదాలో తెలుగుదేశం పార్టీ ఉంచుతుందని అన్నారు. అందుకే తామందరం టిడిపికి అండగా ఉంటామని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. అనంతరం చమర్తి మాట్లాడుతూ బలిజ సామాజికవర్గంకు తెలుగుదేశం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, అనేకమంది నాయకులకు ఉన్నత పదవులను కట్టబెట్టిందని, భవిష్యత్తులో కూడా వారి గౌరవం ఏమాత్రం తగ్గకుండా చూసుకునే బాధ్యత టిడిపిలో ప్రతి నాయకుడి పై ఉందని చెప్పారు. తాము కూడా ఎల్లప్పుడూ సామాజిక వర్గానికి సముచిత గౌరవం ఇస్తూనే ప్రతి కార్యకర్తకు నాయకునికి అండగా ఉంటామని చమర్తి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి ముఖ్య నాయకులు గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రమౌళి, దొంతం శివ ప్రసాద్, చంగల్ రాయుడు, కొండ శీను, మాజీ సర్పంచ్ ఎంఎల్ నారాయణ, ఎం ఎల్ లక్ష్మీ నరసయ్య,చంగల్ రాయుడు, కేవస్ నరసింహులు ,శ్రీనివాసులు, ప్రభాకర్, నరసింహ, మోహన్, చంద్రమోహన్, వెంకటస్వామి, హరినాథ్, రంగయ్య, చంద్రశేఖర్, పశుపతి, గిరిధర్, నరసింహారావు, సుధాకర్, వరదయ్య, కదిరయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## యోగా సాధనతో ఆరోగ్యకరమైన జీవితం: ఎంపీడీఓ




గాలివీడు, జూన్ 9(ప్రభాతవార్త):

నిత్యం యోగా సాధనతో ఆరోగ్యకరమైన జీవనంతో పాటు ఆత్మస్థైర్యం పెరుగుతుందని ఎంపీడీఓ జవహర్‌బాబు తెలిపారు. సోమవారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో తహసీల్దార్‌తో కలిసి యోగా ట్రైనీల ఆధ్వర్యంలో వివిధ శాఖల సిబ్బందితో కలిసి యోగాసనాలు వేయించారు. అనంతరం హైస్కూల్ నుండి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అన్ని వయసుల వారికి శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందన్నారు. యోగా చేసే వ్యక్తులు తమ ఒత్తిడి, ఆందోళన స్థాయిలపై ఎక్కువ నియంత్రణ కలిగి ఉంటారని, అంతేగాక ఆరోగ్యకరమైన జీవనశైలిని నడిపిస్తారని గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు నాగరాజు, శ్రీనివాసులు, ఆర్ఐ బాలాజీ, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

కడప, జూన్ 9 ప్రభాతవార్త

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.




# జిల్లాలో యోగాంధ్ర ర్యాలీలు..







కడప, జూన్ 9 :(ప్రభాతవార్త):

యోగా పై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామపంచాయతీలో ర్యాలీలు నిర్వహించారు. సోమవారం యోగాంధ్ర2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాల్లో యోగాపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో వివిధ మండలాలు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి.ప్రజలందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన కల్పించారు. యోగాసనాలు వేయటం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. యోగ వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం వెల్లివిరుస్తుందని ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదని యోగా శిక్షకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యోగా శిక్షకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 విజన్

## ఆక్షన్ ప్లాన్ యూనిట్ కార్యక్రమంలో మంత్రి

కడప, జూన్ 9 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సోమవారం మధ్యాహ్నం అమరావతి నుండి నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా, రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, తదితర జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఆయా జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర 2047, నియోజకవర్గ విజన్ ఆక్షన్ ప్లాన్ యూనిట్ కార్యక్రమం గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకొని అనుకున్న లక్ష్యాన్ని 100 పూర్తి చేయాలని పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం

రాజంపేట అర్బన్, జూన్ 9 ప్రభాతవార్త



కడప రేణిగుంట జాతీయ రహదారిలో గుండ్లూరు క్రాస్ రోడ్ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తెనాలి మండలం నిడప్రోలు చెందిన మోహన్ (20) అనే బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి దుర్మరణం చెందాడు. బోయినపల్లి నుంచి నందలూరు వైపు వెళుతుండగా అటువైపు గుండ్లూరు నుంచి వస్తున్న రెండు మోటార్ బైకులు ఢీ కొట్టుకోవడంతో ఏడు మందికి గాయాలయ్యాయి. మరో ఇంజనీరింగ్ విద్యార్థి జగదీష్, మరో వ్యక్తి నరసింహులు తీవ్ర గాయాలయ్యాయి. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యాఖ్యలు గర్హనీయం



వేంపల్లి; జూన్ 09 (ప్రభాత వార్త):

సాక్షి టీవీలో చర్చా వేదికలో కృష్ణం రాజు అనే విశ్లేషకుడు, జర్నలిస్టు రాజధాని అమరావతి పై అనుచిత, అసభ్యకరమైన,అశ్లీలమైన వ్యాఖ్యలు చేయడం గర్హనీయం, శోచనీయం, దురదృష్టకరం.ఈ వ్యాఖ్యలు రాజధాని అమరావతిని కించపరచడమే కాకుండా మహిళా లోకాన్ని అవమాన పరచడమే అవుతాయి. కృష్ణం రాజు, సాక్షి యాజమాన్యం ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకుని రాష్ట్ర ప్రజలకు,ప్రత్యేకించి మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి. ఫ్రీ జోన్‌రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి.విద్యా,ఉద్యోగాలలో స్థానిక, స్థానికేతర కు సంబంధించి రాష్ట్రాన్ని నాల్గు జోన్లుగా విభజించారు. పాత జిల్లాలు శ్రీకాకుళం , విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు మొదటి జోన్ పరిధిలోకి,తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలు రెండవ జోన్ పరిధిలోకి,గుంటూర్,ప్రకాశం, నెల్లూరు జిల్లాలు మూడవ జోన్ పరిధిలోకి, కడప, కర్నూల్,అనంతపురం,చిత్తూర్ జిల్లాలు నాల్గవ జోన్ పరిధిలోకి వస్తాయి.రాజధాని అమరావతి ప్రాంతం మూడవ జోన్ పరిధిలోకి వస్తుంది. విద్యా, ఉద్యోగాలకు సంబంధించి మిగతా ప్రాంతాల కంటే రాజధాని ప్రాంతం లో అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.రాజధాని అన్ని ప్రాంతాలకు సంబంధించినది. కాబట్టి అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు రావాలంటే రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి.

## మంత్రి లోకేష్‌కి అభినందనలు

కడప, జూన్ 9 ప్రభాతవార్త

విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ మరొక్కసారి ఉపాధ్యాయుల పక్షిపాతిగా నిలవడం అభినందనీయం . పంతాలకు పట్టింపులకు పోకుండా మెజార్టీ ఉపాధ్యాయుల నిర్ణయం మేరకు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించడానికి చివరి నిమిషంలో నిర్ణయం తీసుకొని అనేక మంది ఉపాధ్యాయ మన్ననలు పొందినందుకు ఎన్ టి ఏ రాష్ట్ర శాఖ పక్షాన అభినందిస్తున్నాం ఉపాధ్యాయ లోకం మీకు ఎప్పటికీ రుణపడి ఉంటుందని నోబుల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తిరి.

## ఉషాకిరణ్ విద్యార్థులకు ప్రతిభా అవార్డు ప్రధానం

**వేంపల్లి: జూన్ 09 (ప్రభాత వార్త):**




పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డ్స్‌ను ప్రకటించింది. ఇందులో భాగంగా ఈరోజు కడప పట్టణంలోని మాధవి కన్వెన్షన్ నందు జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఉషా కిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పూనేటి తేజేష్, పడమటింటి కేశవానందు లకు 20 వేల రూపాయల చెక్కును, ప్రశంసా పత్రము, మెడల్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఎంవి రామచంద్రారెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీమతి అదితిసింగ్, జిల్లాఎస్పీ ఈజీ అశోక్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షంషుద్దీన్, కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి పాల్గొన్నారు.

## యోగాంధ్రపై అవగాహన ర్యాలీ




**దువ్వూరు, జూన్ 09, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాలలో సోమవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు యోగాంధ్రపై అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు ఇంచార్జ్ ఎంపీడీఓ హరికృష్ణ తెలిపారు. మండల కేంద్రమైన దువ్వూరులో యోగాకు చెందిన గురువు తిరుమల రావు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుండి 3రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం పలు యోగా ఆసనాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రాయుడు, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**దువ్వూరు, జూన్ 09, ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వివిధ రకాల సమస్యలను వెంటనే సిబ్బంది పరిష్కరించాలని తహసీల్దార్ అక్బర్ బాష అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ముఖ్యంగా రీ సర్వే జరిగిన గ్రామాల నుండి రైతులు ఎక్కువ సంఖ్యలో వచ్చి వినతిపత్రాలు అందజేశారు. తమ పొలాలు రిజిస్ట్రేషన్ ప్రకారం లేవని తక్కువగా చూపిస్తున్నారని వాటని సరిచేయాలని కోరుతున్నారు. అలాగే మరి కొంతమంది రైతులు తమకు పాస్ బుక్కులు కావాలని ధరఖాస్తులు చేశారు. మీ సేవ సచివాలయ పరిధిలో ఉన్న ఆన్‌లైన్ సేవలు ప్రభుత్వం నిలిపివేసిందని 3రోజుల తర్వాత వాటి సేవలు అందుతాయని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## సాక్షి యాజమాన్యంపై చర్యలు చేపట్టాలి



**బద్వేల్ అర్బన్, జూన్ 9, ప్రభాతవార్త**

రాజధాని అమరావతిపై, అక్కడ నివసించే మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రఘురామ కృష్ణంరాజు, ప్రోత్సహించిన సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు తో పాటు వ్యాఖ్యలు చేయించిన సాక్షి యజమాని జగన్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పలువురు మహిళలు బద్వేలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫిర్యాదు చేసిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచార దాడి చేయించడమే కాకుండా, మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయించడం దుర్మార్గమన్నారు. అంతేకాకుండా అమరావతిలో అధికంగా ఉన్న బీసీ ఎస్సీ మహిళలను అవమాన తరచి, ప్రముఖ బౌద్ధ క్షేత్రం పై దాడి చేయించి కుంభకోణాల నుంచి ప్రజా దృష్టిని మళ్లించేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్న జగన్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ముమ్ముందు ఎప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పాలకొండ సుధారాణి, బద్వేల్ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి, 33 వ వార్డు కౌన్సిలర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మిత్తి కాయల సునీత, జిల్లా జనరల్ సెక్రెటరీ ఆదిలక్ష్మమ్మ, కౌన్సిలర్లు ధనలక్ష్మి, శివమ్మ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుంది

**పులివెందుల,జూన్9,ప్రభాత వార్త:**

రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని అక్రమం కేసులు పెట్టడం తప్ప అభివృద్ధి చేయడం లేదని వైసిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం టిడిపి తోరణాలు తొలగించిన కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నాయకులను పట్టణ పరిధిలోని సబ్ జైల్లో కలవడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటిన రాష్ట్రానికి గాని, ప్రజలకు కానీ చేసింది ఏమీ లేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. వైసిపి కోసం పనిచేసే వారిపై అక్రమ కేసులు తోపాటు ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి బెయిల్ రాకుండా మానసికంగా వైసిపి నాయకులను గురి చేస్తున్నారని అన్నారు. కాలం ఎప్పటికీ ఇలాగే ఉండదని మళ్లీ వచ్చేది వైసిపి అని అప్పుడు ఇంతకు ఇంత బదులు తీర్చుకుంటామన్నారు. రాజకీయ పార్టీలు చూడకుండా అందరికీ అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మహానాడు సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి టిడిపి తోరణాలు కడితే దాని తొలగించినందుకు 307 సెక్షన్ పెట్టడమే కాకుండా ఊరిలో లేని వారిపై కూడా ఈ కేసులో పెట్టడం జరిగిందన్నారు. టిడిపికి చెందిన బీటెక్ రవి మరియు జెసి ప్రభాకర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి తలుచుకుంటే ఒక క్షణం కూడా ఉండలేమని చెప్పడం జరిగిందన్నారు. వైఎస్ జగన్ పాలన పారదర్శకంగా జరిగిందన్నారు. అత్యాచారాలు మితిమీరి పోయాయన్నారు. ఇప్పటికైనా అధికారులు న్యాయం వైపు ఉండి పని చేయాలన్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

## గిరిజన భూముల పై దౌర్జన్యాలను ఖండిస్తూ ప్రజాసంఘాలు నిరసన

**కె.వి పల్లి జూన్ 9 ప్రభాతవార్త :**

స్థానిక మండలం లో ని మారెళ్ల పంచాయతీ, మంచాలమంద గ్రామంలో గిరిజనుల భూములపై జరుగుతున్న దౌర్జన్యాలను ఖండిస్తూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. సుమారు 30 సంవత్సరాల క్రితం, అప్పటి తహసిల్దార్ వెంకట సుబ్బారెడ్డి మంచాలమంద గ్రామానికి చెందిన గిరిజన యానాదులకు 10.5 ఎకరాల భూమిని అధికారికంగా పట్టాలు జారీ చేసారు. అప్పటి నుంచి గిరిజనులు ఆ భూమిని సాగు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, స్థానిక అగ్రవర్ణ వర్గాలైన చీపాటి నాగిరెడ్డి మరియు వారి అనుచరులు అనేక రూపాల్లో అడ్డంకులు సృష్టిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఇటీవలి కాలంలో గిరిజనులు తమకు కేటాయించిన భూమిలో నివాస స్థలాలు ఏర్పరచుకోగా, వాటిని అక్రమంగా ధ్వంసం చేశారు. అంతేకాకుండా, ఒక గిరిజన వృద్ధునిపై మరియు యువతిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. బాధితులు 11 రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటికీ సంబంధిత అధికారులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజా సంఘాలు తీవ్రంగా స్పందించి ఆందోళన కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "దశాబ్దాలుగా గిరిజనుల హక్కులను కాలరాస్తూ, భూములను బలవంతంగా ఆక్రమించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది కేవలం భూ సమస్య కాదు ఇది హక్కుల కోసం పోరాటం" అని వ్యాఖ్యానించారు. కేవి పల్లి ఎస్ఐ చిన్న రెడ్డప్ప ప్రజా సంఘ నాయకులతో మాట్లాడుతూ విచారించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి రెవెన్యూ కార్యాలయం వరకు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆందోళన అనంతరం, ప్రజా సంఘ నాయకులు తహసిల్దార్ నరేంద్ర కుమార్ ను కలుసుకోవడానికి రెవెన్యూ కార్యాలయానికి వెళ్లగా, సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉన్నప్పటికీ, తహసిల్దారు గైర్హాజరయ్యారు. తద్వారా, కార్యాలయంలో ఉన్న జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇందులో బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని, బాధిత గిరిజనులకు భద్రత కల్పించాలని, మరియు వాటి నష్టానికి న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.జీ.వై.ఎస్.ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దం శ్రీనివాసులు,గౌరవాధ్యక్షులు జానం గంగిరెడ్డి,జిల్లా అధ్యక్షుడు కిల్లా విజయ్ కుమార్,బీజేపీ సీనియర్ నాయకులు నిమ్మనపల్లి పురుషోత్తం,ఏపీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముల్లంగి చంద్రయ్య,గిరిజన నాయకులు రాజేష్, టేకుమంద రెడ్డప్ప, ఎస్.రవి, కే.వెంకటరమణ, ఎన్.శ్రీనివాసులు, టీ. బాలాజి,ఏ.పీ ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాసులు, అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రజా సంఘ నాయకులు

## పూర్తయిన దివ్యాంగ పిల్లల సమగ్ర సర్వే

**మదనపల్లిక్రైమ్, జూన్ 9 ప్రభాతవార్త.**



దివ్యాంగ పిల్లల సంక్షేమానికి సమగ్ర శిక్షా (విద్యా శాఖ) చేపట్టిన సర్వే సోమవారం ముగిసినట్లు ఎంఈఓలు ప్రభాకర్ రెడ్డి, రాజగోపాల్ లు తెలిపారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. సుబ్రహ్మణ్యం, సహిత విద్యా జిల్లా కోఆర్డినేటర్ శ్రీ జనార్దన్ ఆదేశాల మేరకు, మదనపల్లి మండలంలోని భవిత కేంద్రంలో దివ్యాంగ పిల్లల కోసం సమగ్ర సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 13వ తేదీ నుంచి నిర్వహించిన సర్వే సోమవారం ముగిసిందన్నారు. ఈ సర్వే ద్వారా మదనపల్లి మండలంలో 34 మంది దివ్యాన్ని పిల్లలను కొత్తగా గుర్తించడం జరిగిందన్నారు. గుర్తించిన పిల్లల కు వ్యక్తిగత దినచర్యలు, ప్రత్యేక విద్య, పరిసరాల మీద ప్రాథమిక అవగాహన, ప్రత్యేక అవసరాలు పిల్లల తల్లిదండ్రులకు శిక్షణ, వైద్య సేవలు, ప్రభుత్వ పథకాల మీద అవగాహన, ఉపకరణాల పంపిణీ, దివ్యాంగ పిల్లలు వ్యక్తిగత నైపుణ్యాలను గుర్తించడం వంటి సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించడం జరిగింది అన్నారు. దివ్యాంగ పిల్లల వయసుకు తగిన విధంగా వారికి దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలలో భవిత కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించి, వారికి సదరం సర్టిఫికెట్లు తీయించడం జరిగిందన్నారు. ఫిజియోథెరపీ అవసరమైన విద్యార్థులకు ప్రత్యేకంగా ఫిజియోథెరపీ చేయించడం జరిగిందన్నారు. సర్వే నిర్వహణలో పాల్గొన్న సహిత విద్య ఉపాధ్యాయులు ఎ. నాగేంద్ర, ఎన్. రెడ్డమ్మ లను ఎంఈఓలు అభినందించారు.

## యోగ ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**సిద్ధవటం జూన్9 ప్రభాతవా ర్త**



యోగ ప్రతి ఒక్కరికి దినచర్లలో భాగం కావాలని ఆరోగ్యవంతమైన సమాజమే ప్రభుత్వ లక్ష్యమని మం డ్రల విస్తరణ అధికారి తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం ప్రధాన రహదారి కూడలిలో సోమవారం యోగ సాధన కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మండల విస్తరణ అధికారి, మెహతాబ్ యాస్మిన్ మాట్లాడుతూ యోగ ప్రతి ఒక్కరికి దినచర్యలో భాగం కావాలని ఆరోగ్యవంతమైన సమాజమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పని ఒత్తిడికి గురవుతున్నారని, ఈ ఒత్తిడికి యోగ ఒక దిన చర్య ఔషధం లాంటిదని దీర్ఘకాలిక వ్యాధులకు యోగ తో నివారణ అవుతుందని ప్రజలకు అవగాహన చేసి ర్యాలీ నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పంచాయతీ సెక్రెటరీ రాజేష్, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మర్రికుంటపల్లె మాజీ ఎంపీటీసీ మృతి

**కలికిరి, జూన్ 9, ప్రభాతవార్త:**

మర్రికుంటపల్లె పంచాయతీ ఎంపీటీసీగా పనిచేసిన చింతపర్తి సావిత్రమ్మ(45) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. సావిత్రమ్మ ఎంపీటీసీగా మర్రికుంటపల్లె పంచాయతీలో ప్రజలకు తమ వంతు సేవలు అందించారు. పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. మాజీ ఎంపీటీసీ మృతి సమాచారం తెలుసుకున్న పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మాజీ ఎంపీటీసీ సావిత్రమ్మ చింతపర్తి వెంకటరమణకు వారి కుటుంబ సభ్యులకు తమ నల్లారి కుటుంబం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## గ్యారంపల్లి కళాశాలలో ఇద్దరు షైనింగ్ స్టార్స్

**కె.వి పల్లి, జూన్ 9, ప్రభాతవార్త:**



కె.వి పల్లి మండలంలోని గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నమయ్య జిల్లా ఇంటర్మీడియట్ షైనింగ్ స్టార్స్ కు ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. డా. చెన్నకేశవులు ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్యారంపల్లి గురుకుల కళాశాల 202325 లో ఎంఐసి గ్రూపు చదివిన ఈ. భరత్ మరియు బి. నవీన్ నాయక్ ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. రాయచోటి లోని సుధా కళ్యాణ మండపం నందు షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డుల ప్రధాన ఉత్సవంలో కలెక్టర్ చామకూరి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని 20 వేల క్యాష్ ప్రైస్, గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం విద్యార్థులకు ప్రధానం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులను, కళాశాలనుండి షైనింగ్ స్టార్స్ ఎంపిక కావడానికి విశేష కృషి చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చెన్నకేశవులు మరియు అధ్యాపకులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ రామకృష్ణాంజనేయులు, డాక్టర్ కొండయ్య ని అభినందించారు.

## విద్యార్థులకు సన్మానం..

**సుండుపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:**



మండల వ్యాప్తంగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభా అవార్డుకు ఎంపికైన విద్యార్థులు సోమవారం రాయచోటి సుధా ఈవెంట్స్‌లో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు తెలుగుదేశం నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమానికి సుండుపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు శ్రీధర్, గాయత్రీ, సత్య కుమారి, రాజు మరియు పించా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి నయోమి హెలీన, రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఆసియ మరియు తిమ్మసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి రామ జగదీష్ హాజరయ్యి కలెక్టర్ నుంచి మెరిట్ సర్టిఫికెట్, గోల్డ్ మెడల్, 20000/ రూపాయలు చెక్కు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థినిలు ఎంపిక

**కలికిరి, జూన్ 9, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లాలో విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబా పూలే ఏపీ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని ఆవుల లక్ష్మీప్రియ, ఎల్.దివ్య, బి.శిరీషాలు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానాచార్యులు వై.సోమశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఒక్కో విద్యార్థినికి రూ.20 వేలు చొప్పున నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందించడం జరిగిందన్నారు.

## యోగ ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం

**పోరుమామిళ్ల రూరల్, జూన్ 9 ప్రభాతవార్త:**




యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్ర భ్రుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్ర 2005 ప్రచారంలో భాగంగా పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్, పంచాయతీ కార్యదర్శి రవి శంకర్ రెడ్డి సిబ్బంది పోరుమామిళ్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక, శారీరక రుగ్మతులను పోగొట్టుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థలంను ఆక్రమించారని హ్యూమన్ రైట్స్‌కు ఫిర్యాదు

**పోరుమామిళ్ల రూరల్, జూన్ 9ప్రభాతవార్త:**

40 సెంట్లు స్థలమును ఆక్రమించిన వారి బారి నుండి కాపాడి న్యాయం జరిపించాలని టిడిపి సీనియర్ కార్యకర్త పోతుగంటి జమాల్ సాబ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పూర్తి విచారణ జరిపించి న్యాయం చేస్తామని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు తెలిపారు.

## 37మంది గర్భవతులకు వైద్య పరీక్షలు

**దువ్వూరు, జూన్ 09, ప్రభాతవార్త:**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం కింద 37మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందజేసినట్లు వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, వికసిత, హేమలత, రోహిణిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు గర్భవతులతో మాట్లాడుతూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ప్రతి వారం డాక్టర్ల సలహాలు పొందాలని అన్నారు. గర్భవతులలో 17మంది కష్టతరమైన కాన్పులు అయ్యే అవకాశం ఉన్నందున వారు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహార పధార్థాలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలని తెలిపారు.

## ప్రతిభ అవార్డు అందుకున్న గాయత్రి కళాశాల విద్యార్థిని

**బద్వేల్ అర్బన్ జూన్ 9, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక ప్రతిభ అవార్డుల్లో భాగంగా సోమవారం మాధవి కన్వెన్షన్ హాల్ కడపలో కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా బద్వేల్ లోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల మా విద్యార్థిని పి సృజన ప్రతిభ అవార్డును మరియు 20,000 చెక్కు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కత్తెర పల్లె రామ్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లెముల లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ విద్యార్థిని ఈ మేరకు అర్హత సాధించేందుకు శాయశక్తుల కష్టపడిన అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవం లో కళాశాల గౌరవ సలహాదారులు డాక్టర్ గంగిరెడ్డి రామలింగారెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగినది.

## అసువత్రి భవన నిర్మాణానికి నిధులు కేటాయించండి

**వేంపల్లి: జూన్ 09 (ప్రభాత వార్త):**

గత ప్రభుత్వం లో అసంపూర్తిగా నిలిచిపోయిన వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు సోమవారం విజయవాడ కలెక్టరేట్ లో రాష్ట్ర వైద్య విద్యా శాఖా మంత్రి సత్యకుమార్ ను కలసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ఆసుపత్రి లో ఉండాల్సిన మౌలిక వసతులను మెరుగు పరచాలని కోరినట్లు చెప్పారు. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరగా సానుకూలంగా మంత్రి స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామచంద్రారెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏవి.సుబ్బారెడ్డి ఎన్నిక

**మదనపల్లె, జూన్ 9 ప్రభాతవార్త :**



జాతీయ ఆర్గనైజేషనల్ జనరల్ సెక్రటరీగా డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెడరేషన్ ఆఫ్ ప్రైవేట్ ఆసుపత్రుల అండ్ నర్సింగ్‌హోమ్స్ అసోసియేషన్ ఇండియా వారు తనను ఎంపిక చేశారన్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ ఎన్నిక ద్వారాజాతీయస్థాయిలో మదనపల్లెకు గుర్తింపు వచ్చిందన్నారు. ఈనెల 7,8వ తేదీల్లో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో ఐటిసి వెల్‌కంహోటల్‌లో జరిగిన ఆల్ ఇండియా జనరల్‌బాడీ సమావేశంలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారన్నారు. మదనపల్లె ఐఎంఎ తరపున అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్ ఎల్.వెంకటరమణారెడ్డి, డాక్టర్ ప్రశాంత్‌గుప్తాలు డాక్టర్ సుబ్బారెడ్డిని అభినందించారు. డాక్టర్ల సమస్యల పరిష్కారంలో ముందుంటానని తెలిపారు. అన్ని రాష్ట్రాల ప్రైవేటు ఆసుపత్రుల, నర్సింగ్‌హోమ్‌ల అధిపతులు అసోసియేషన్ తరపున అభినందనలు తెలిపారు. డాక్టర్లపైన జరుగుతున్న దాడులు, అనేక సమస్యలపై జాతీయస్థాయి దృష్టికి తీసుకురావడం జరుగుతుందన్నారు.

## ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం వేడుకలు



సమావేశానికి హాజరైన హిందూ సంఘాల ప్రతినిధులు

**పులివెందుల, జూన్ 9, ప్రభాతవార్త:**

రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం పురస్కరించుకొని సరస్వతి విద్యా మందిరంలో హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ పటాభిషేకం ను స్మరించుకుంటూ ధ్వజ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ధ్వజ ఆవిష్కరణ అనంతరం పటాభిషేక ఘట్టాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు, సంస్కృత శ్లోకాల పారాయణం, దేశభక్తి నినాదాలు చోటు చేసుకున్నాయి.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయవాద పరిషత్తు ఉపాధ్యక్షులు సుబ్బరాజు గుప్తా మాట్లాడుతూ"ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మ పరిరక్షకుడిగా మాత్రమే కాదు, పరిపూర్ణ పాలకుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని" అన్నారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం, ధైర్యం, పరాక్రమం, హిందూ స్వభిమానాన్ని కాపాడిన తీరుపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయస్వయంసేవక్ చెందిన నాయకులు, కార్యకర్తలు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

## శ్రీ విద్యా విద్యార్థులకు ప్రతిభా అవార్డులు



**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 9 ప్రభాతవార్త :**

స్థానిక సూపర్ బజార్ రోడ్డు లోని శ్రీ విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు ఏపీ ప్రభుత్వం అందజేసిన ప్రతిష్టాత్మక ప్రతిభా పురస్కారాలు 2025 కి ఇద్దరు విద్యార్థులు ఎంపికైన విషయం విధితమే. కాగా సోమవారం కడపలోని మాధవీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా గీతాంజలి (ఎంపిసి 991), సఫియా (బైపిసి 990), మెడల్, మెరిట్ అవార్డు, 20,000 నగదు పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు, డైరెక్టర్లు శ్రీకాంత్ కుమార్ రెడ్డి, రామమోహన్, దస్తగిరి అభినందించారు.

## రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ

**కె.వి.పల్లి, జూన్ 9 ప్రభాతవార్త**

మండలం లో ని సొరకాయల పేట గ్రామం రైతు సేవ కేంద్రం లో సబ్సిడీతో వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు సేవా కేంద్ర సిబ్బంది ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం రైతులకు 40 శాతం సబ్సిడీ లో భూమికి సంబంధించిన పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో పాటు దగ్గర్లోని ఫోను తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఓటిపి వస్తుంది అని దాని ప్రకారం బయటకు ఉత్తమ కాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 30 కేజీల బస్తా 1710/ రూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్నట్లు రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల పల్లి సర్పంచ్ కృష్ణయ్య, విశ్వనాథరెడ్డి, చలపతి, జయన్న మరియు రైతులు పాల్గొన్నారు.



వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేస్తున్న దృశ్యం


**WANTED**

Un-Skilled Qualification 10th Class BC-D-1, Un Skilled Sc-1, Qualification ITI Electrical, Skilled -Oc-1M/s Gadekula Venkata Ramana, Kadapa, cell no: 94901 83662

**MYDUKUR MUNICIPALITY**

**'e' Procurement Tender Notice No. 01/DMF 2024-25/ E1 and 02/DMF 2024-25/E1 (1st call) Dt.09.06.2025**

| | |
|---|---|
| Estimate Cost (2 no.of works) : 40.50 Lakhs | |
| Bid Document Downloading Start Time | : 12.06.2025 @10.00 AM. |
| Bid Document Downloading end date | : 26.06.2025 @ 5.00 PM. |
| Last date/Time of receipt of Tender | : 26.06.2025 @ 5.30 PM. |

Contact: Commissioner, Mydukur Municipality - 8008559302. Further details can be seen @ 'e' Procurement market place @ www.'e'procurement.gov.in Assistant Engineer, Contact No.94945 16166.

**Municipal Commissioner**
**Mydukur Municipality**

# సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయం

## విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ జిల్లా ఇంచార్జ్ శరత్ కుమార్



**రాజంపేట అర్బన్, జూన్9 ప్రభాతవార్త**

అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా సంస్థ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ భూపతి రాజు దత్తత తీసుకున్న నాలుగు గ్రామాల్లో ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయమని సంస్థ కడప, అన్నమయ్య జిల్లాల ఇంచార్జ్ కె.శరత్ కుమార్ రాజు పేర్కొన్నారు. ఆదివారం, సోమవారం గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో మదన గోపాలపురం, తాళ్లపాక పంచాయతీలలో ఉచిత కంటి వైద్యం వాసన్ఐ కేర్ హాస్పిటల్ వారిచే నిర్వహించారు. ఈ శిబిరంలో మొదటిరోజు 150 మందికి, రెండో రోజు 165 మందికి కంటి పరీక్షలు చేసారు. ఇందులో 52 మందికి కంటికీ శుక్లలు ఉన్నందున ఉచిత ఆపరేషన్ సెలెక్ట్ చేయడమైనది. వైద్య పరీక్షలు వాసన్ ఐ కేర్ డాక్టర్ వెంకటేష్ మంజునాథ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైసన్ ఆఫీసర్స్ అంజనరాజు, కోనేటి రవిరాజు, శివరామరాజు, గ్రామ పెద్దలు, విశ్వనాధరాజు శంకరరాజు, అక్షరాల మాజు ఆలయకామిటీ చైర్మన్, వైస్ సర్పంచ్ రుద్రనారాయణరాజు సర్పంచ్, పెంచలయ్య, ఎల్ఐసి యూనియన్ ప్రెసిడెంట్ వెంకటసుబ్బయ్య, గ్రామ పెద్దలు శంకర్ రాజు, సుబ్బ రామరాజు బాలరాజు,చిన్నశేషమరాజు, మోహనరాజు, వెంకటసుబ్బరాజు అంజనమ్మ, ఆదిలక్ష్మమ్మ, రాజేశ్వరి, లక్ష్మమ్మ , గ్రామ సభ్యులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్టీయు ఆవిర్భావ దినోత్సవం



**రాజంపేట అర్బన్, జూన్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాజంపేటలో సోమవారం ఘనంగా జరిగాయి. ఎస్టీయు కన్వీనర్ నరసింహులు ఆధ్వర్యంలో యూనియన్ పథకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వై. సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ నాటినుండి నేటివరకు ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఉపాధ్యాయ సంఘం తమదేనని తెలియచేశారు. స్వాతంత్రం రాక మునుపు నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం చూపులో మరియు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా నాటి నుండి నేటివరకు వీణా విజయరామరాజు, మొహిద్దీన్, వి.వి.రాఘవాచారి, దొంతలూరి సత్యనారాయణ రాజు వంటి మహనీయుల ఆధ్వర్యంలో అడుగుజాడల్లో సంఘం పయనిస్తుందన్నారు. ఎస్జిటి ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పి.రామకృష్ణ, సీనియర్ నాయకులు ఎస్. మురళీ మనోహర్,ఎస్. సుబ్రహ్మణ్యం రాజు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు, స్వామినాథ్ జిల్లా కౌన్సిలర్ ఎన్. సత్యనారాయణ, జిల్లా ఆర్థిక కమిటీ ఆలూరి వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయరామయ్య, జిల్లా కౌన్సిలర్లు గంగాధర్, మోహన్ రావు, రాజంపేట మండల అధ్యక్షుడు జి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రశేఖర్, ఆర్థిక కార్యదర్శి ఎం. శంకర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, జిల్లా కౌన్సిలర్ సురేంద్ర రెడ్డి, పెనగలూరు మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, పుల్లంపేట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, వల్లూరు సిద్దయ్య, చిట్వేల్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి రాజంపేట మండల ఉపాధ్యక్షుడు జి. పెంచలయ్య, ఎస్టియు నాయకులు హరినాథ్,రామకృష్ణారెడ్డి, పుల్లంపేట ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, యోగా నంద తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు భార్యపై భర్త కత్తితో దాడి

## ప్రాణాలు తెగించి కత్తి దాడిని అడ్డుకున్న యువకులు

**రాజంపేట అర్బన్, జూన్ 9 ప్రభాతవార్త**



కత్తిపోట్లకు గురైన హరిని

పట్టపగలు కట్టుకున్న భార్యను విచక్షణా రహితంగా కత్తితో దాడి చేసిన భర్త ఉదంతమిది. సోమవారం తాళ్లపాక చెరువు కట్టపై భర్త దాడి చేస్తుండగా ప్రాణాలు తెగించి ముగ్గురు యువకులు ఆమెను కాపాడారు. తాళ్లపాకకు చెందిన రామయ్య , హరిణి దంపతుల మధ్య స్వల్ప వివాదం కత్తో దాడి చేసే వరకు వెళ్ళింది. విచక్షణ కోల్పోయిన రామయ్య భార్యపై కత్తితో ఇష్టమొచినట్లు దాడి చేశాడు. శరీరంపై ఆమెకు 11 చోట్ల గాయాలయ్యాయి. గ్రామంలో అందరూ దిష్టిబొమ్మలను చూస్తున్నారు తప్ప ఎవరూ అడ్డుపడలేదు. అప్పటికే హరిణికి రక్తగాయాలు అయ్యాయి. దీంతో గ్రామానికి చెందినతిరుపతిరాజు, తిరుమలరాజు, మల్లికార్జున రాజు అనే యువకులు దీంతో వారికి కూడా కత్తి పోట్లు పడి గాయపడ్డారు. ఇదిలా ఉంటే భార్యపై కత్తితో దాడి చేస్తుండగా అడ్డుకోబోయిన యువకులను భర్త వైపు బంధువుల మహిళలు అతని భార్యను అతను చంపుకుంటాడో, నరుక్కుంటాడో మీరు ఎవరు అంటూ ప్రశ్నించినట్లు ఆ యువకులు తెలిపారు. హరిణిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. మన్నూరు సిఐ కులాయప్ప కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయ విధానం యొక్క అవశ్యకత



**సుండుపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ప్రకృతి వ్యవసాయ విభాగంలో పనిచేస్తున్న ఏటీఎం ఏ గ్రేట్ పిఏ ఎం డి ఎస్, పొలాలను పరిశీలిస్తున్న రాష్ట్రస్థాయి అధికారి విజయ్. డిఎంఎంటిగా పనిచేయుచున్న వీరనాగయ్య యొక్క సొంత పొలాలను రాష్ట్రస్థాయి పరిశీలకులు మరియు జిల్లా హెచ్ఆర్ లోకేష్ విమర్శకు వచ్చిన ఎన్ఎఫ్ఐలు మండల ఎంటి యాటికలు రామాంజనేయులు సిడిఎఫ్ రమేష్ సోమవారం పరిశీలించడం జరిగినది. పంటల జీవవైవిధ్యం గురించి అదేవిధంగా ఏటీఎం వల్ల నిరంతర ఆదాయాన్ని గురించి సిబ్బందితో మాట్లాడి సాగు విధానాల గురించి ప్రకృతి వ్యవసాయ విధానము యొక్క ఆవశ్యకత గురించి తెలపడమే కాకుండా మండలంలో ప్రకృతి వ్యవసాయ విధానం అమలయ్యే గ్రామాలలో అందరి రైతులను ఈ విధానం లోకి తీసుకురావాలని రాష్ట్రస్థాయి అధికారులు ఆదేశానుసారం ఈ గ్రామాల్లో పనిచేయుచున్న ఎన్జీవో, జేపీఎస్ సిబ్బంది పొలాలను పరిశీలించడం జరిగినది. ఇందులో ఘనజీవామృతం తయారీ విధానం గురించి విత్తన గుళికలు తయారీ విధానం గురించి పీఎండీఎస్ విధానం వలన రైతులకు కలిగే ఆదాయాల గురించి విశ్లేషించడం జరిగినది.

# జిఎస్ మూర్తి కి శుభాకాంక్షలు

**సిద్ధవటం జూన్ 9 ప్రభాతవార్త**

టిటిడి స్టాండింగ్ కౌన్సిల్ సభ్య నిగా ఎంపికైన జిఎస్మూర్తికి ఆటోమేటివ్ మ్యానుఫ్యాక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ జిఎం శ్రీనివాసులు మేనేజర్స్ శాదావెంకట సురేష్ కృష్ణులు సోమవారం జిఎస్ మూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఎస్ మూర్తికి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము.

# పూడికతీత పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్



**ప్రొద్దుటూరు జూన్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాబోవు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పట్టణము లోని ప్రధాన కాలువల లోని పూడక తీత పనులను సోమవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కాలువలైన మడూరు కాలువ నందు పూడికతీత పనులను చేపట్టిన నేపథ్యంలో శ్రీనివాస నగర్ డిపో సందు (కొత్త రోడ్) వద్ద కాలువ పూడిక తీత పనులను కమిషనర్ పర్యవేక్షించారు. పట్టణంలో పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగుపరిచేందుకు పూడికతీత పనులను వేగవంతంగా చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీరు జి వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మానసిక శారీరక దృఢత్వాన్ని పెంచేది యోగ ఆసనాలు

## టిడిపి నాయకులు తలారి రమేష్, కాచన శ్రీనివాస్ రెడ్డి



**ప్రొద్దుటూరు జూన్ 9 ప్రభాతవార్త**

యోగా ఆసనాల వల్ల అనేక శారీరక మానసిక ప్రయోజనాలను పొందుతామని 26వ వార్డు టిడిపి నాయకులు తలారి రమేష్ కాచన శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో 26వ వార్డులోని సచివాలయ ఉద్యోగులతో పాటు వారు భారీ యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వారు క్లుప్తంగా వివరించారు యోగా రోగ నిరోధక శక్తి వ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడుతుందన్నారు రక్తపోటులు తగ్గించడం శారీరక దృఢత్వం మానసిక శక్తిని పెంచుతుందన్నారు సమతుల్యత రక్తపోటు ఒత్తిడి తగ్గింపు మంచి నిద్ర మరియు మంచి శ్రేయస్సును పెంచుతుందన్నారు పలు రకాల ఆసనాల వల్ల కండరాలను సాగదీయడానికి మరియు బలోపేతం చేయడానికి వస్యతను మెరుగుపరచడానికి మరియు సమతుల్యతను పెంచడానికి యోగ వల్ల శ్వాసను నియంత్రించడంలో సహాయపడుతుందన్నారు యోగ వల్ల జీవ క్రియ ను పెంచడంలో సహాయపడుతుందని బరువు నిర్వహణకు మద్దతు ఇస్తుందని తెలిపారు మనిషిలోని ఆందోళన మరియు నిరాశ లక్షణాలను తగ్గిస్తుందని భావోద్వేగాలను నియంత్రించడంలో సహాయపడుతుందన్నారు యోగ ఆత్మ సాక్షాత్కారాన్ని పెంపొందిస్తుంది అన్నారు యోగాను క్రమం తప్పకుండా సాధన చేయడం ద్వారా ఎన్నో రకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉందని వారు తెలిపారు.

# పరిశుభ్రత పాటిద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం..



**లక్కిరెడ్డిపల్లి : జూన్ 09, ప్రభాత వార్త**

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని టిడిపి మండల ఇన్చార్జి యనమల మన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం దిన్నెపాడు గ్రామం పర్వతారెడ్డిగారిపల్లిలో స్థానిక నాయకులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త కుండీలలోనే వెయ్యాలని , అలాగే తడి చెత్తను పొడి చెత్తను కలపకుండా వేరువేరుగా చెత్తకుండీల్లో నింపాలన్నారు. మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనమందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. నైరుతి రుతుపవనాలు మొదలయ్యాయని ఈ వర్షాకాలంలో దోమలు ఎక్కువగా ఉంటాయని, కాబట్టి ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు చెత్తకుండీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శంకారపు జయరాం, ధర్మరాజు, జయరామ రాజు, రాజంపేట టిడిపి డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, దళిత సంఘం నాయకులు ఓబులేసు, యనమల విశ్వనాద్, పక్కీరయ్య, సంజీవ రాజు, సి. ఎల్.రాజు, ఓబులేసు, ఆది నారాయణ, రంగన్న, రహీం పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఒత్తిడిని జయించవచ్చు



**ముద్దనూరు జూన్09, ప్రభాతవార్:**

ప్రతి ఒక్కరూ వారి నిజ జీవితంలో ఒక భాగంగా యోగాను అలవర్చుకుంటే మానసిక ఒత్తిడిని జయించి, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని సోమవారం నాడు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మేజర్ గ్రామపంచాయతీ నుంచి పాత బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి పరిపూర్ణ అరుంధతి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, ఏపీవో గంగయ్య, వెలుగు ఎపిఎం అపర్ణా, సిసి ఇబ్రహీం, స్వయం సహాయకబృందాలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థిరబింబ ప్రతిష్టాపన మహోత్సవం

**రామసముద్రం జూన్ 9 ప్రభాతవార్త**



మండలంలోని కమ్మవారిపల్లె గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో సీతారామ లక్ష్మన, ఆంజనేయస్వామి వార్ల స్థిరబింబ ప్రతిష్టాపన మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ హోమాలు, విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించి సోమవారం ఉదయం ఆలయ ప్రవేశం విగ్రహ ప్రతిష్ట కుంబాభిషేఖం గ్రామస్తులు ఆధ్వర్యంలో అన్న సమారాధన ఏర్పాట్లు చేశారు. పలువురు టిడిపి పార్టీ నాయకులు స్వామి వారిని దర్శనం చేసుకోని వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు అనంతరం వీరిని ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అంద జేసి పూలమాలలు వేసి సత్కరించారు, ఈసందర్బంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మండల ప్రజలు, గ్రామ ప్రజలుసుఖ శాంతులతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ శ్రీ కోదండ రాములు వారిని కోరుకుంటున్నామన్నారు. స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాటకొండ బాబు రెడ్డి టిడిపి రాష్ట్ర తెలుగు యువత శ్రీరామ్ చినబాబు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి రాటకొండ మధు బాబు రాజంపేట పార్లమెంట్ రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంటి కొండ వెంకటేష్,సర్పంచ్ ఇంజం వెంకటరమణ, చలపతినాయుడు,పెట్రోల్ బంక్ మోహన్ కుటుంబ సభ్యులు సుబ్రహ్మణ్యంనాయుడు రెడ్డెప్ప,రెడ్డెప్పనాయుడు, తిప్పన్న, బిజెపి కృష్ణమూర్తి,మండల బిజెపి అధ్యక్షులు ఆనంద్ మాలేసత్తం సుధాకర్ రెడ్డి,వికాస్ స్వామి,సోమశేఖర్ కోవాకృష్ణ,రంగాని వెంకటేష్,టేక్ పల్లె రమణ తదితరులు పాల్గొన్నారు.

# శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి

**ముద్దనూరు, జూన్ 09, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామంలోనీ శివాలయంలో వైసిపి నాయకులు శివారెడ్డి కుమారులు మణికంఠ రెడ్డి, డాక్టర్ లోకేశ్వర్ రెడ్డిలు ఏర్పాటుచేసిన శుభ కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరుగుతూ వైసిపి కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుడుముల ముని రాజారెడ్డి, గురు ట్రాన్స్పోర్ట్ అధినేత గుర్రప్ప, డాక్టర్ నవ్య జ్యోతిరెడ్డి, మండల కన్వీనర్ శ్రీధర్రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం



**రామసముద్రం జూన్ 9 ప్రభాతవార్త**

యోగాంధ్ర కార్యక్రమంలో భాగముగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు రామసముద్రం మండలములో అన్నమాచార్యుల 32000 సంకీర్తనలుకు గుర్తుగా మండలములో 5 వేదికలలో 1000 మందితో యోగా కార్యక్రమము నిర్వహించగా అందులో ఎంపీడీఓ భానుప్రసాద్, తహశీల్దార్ నిర్మలాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారిగా ఎంపిడిఓ దిన్నేపల్లెలోని ఏపి మోడల్ స్కూల్లో జరిగిన యోగ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనగా సభ్యులుగా తహశీల్దార్, మెడికల్ ఆఫీసర్ లీల, ఏంఈఓ హేమలత, ఆంజనేయులు, మునిస్వామినాయక్ యోగ గురువులు వంశీ, చంద్ర, పార్థ వెలుగు ఏపిఎం. విద్యుత్ శాఖా ఏ ఈ మస్తాన్ వల్లి ఈ పాల్గొన్నారు. అలాగే చెంబకూర్లో జరిగిన యోగంధ్ర కార్యక్రమంలో టీమ్ లీడర్గా డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ పంచాయతీ సెక్రటరీ రెడ్డిశేఖర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీల కార్యదర్శులు, విఆర్ఓలు, సచివాలయం సిబ్బంది, వెలుగు సంఘమిత్ర సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు ఉపాధి హామి పథక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పంచాయతీ గౌరవ సర్పంచులు, ఎంపీటీసీ లు, టీడీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు



సమ్మెకు మద్దతు ఇస్తున్న సిపిఎం నాయకులు

**మదనపల్లె, జూన్ 9 ప్రభాతవార్త :**

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మెకు సిపిఎం నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా శిబిరం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, పెండింగ్లో ఉన్న జీఓలను విడుల చేసికార్మికులను ఆదుకోవాలన్నారు. ఆప్కాస్ కార్మికులకు టైమ్ స్కేల్ అమలు చేయాలని పేర్కొన్నారు. సమాన పనికి సమావేతనం ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్, చనిపోయిన, అనారోగ్యం పాలైన వారి స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆప్కాస్ రద్దు చేస్తే ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, చట్టబద్దమైన సెలువు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు రామక్రిష్ణ, రాజన్న, శ్రీరాములు, క్రిష్ణప్ప, శంకరమ్మ, తులసమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహా, ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి




నిరసన తెలుపుతున్న ఏఐటియుసి నాయకులు

**మదనపల్లె, జూన్ 9 ప్రభాతవార్త :**

విశాఖ ఉక్క పరిశ్రమలో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటియూసి పట్టణ కార్యదర్శి తిరుమల ప్రభుత్వాన్ని కోరారు. ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఉక్కు పరిశ్రమను కాపాడాలని కోరుతూ సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల మాట్లాడుతూ విశాఖ ఉక్కు పోరాటంపై తీవ్ర ఆంక్షలు విధిస్తూ ఉక్క పరిశ్రమలో పనిచేసే కార్మికులపై నిర్బందాన్ని ప్రయోగిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలనే కుట్ర సాగుతోందన్నారు. అన్ని స్టీల్ప్లాంట్లకు సొంత గనులున్నా ఒక్క విశాఖ స్టీల్ప్లాంట్కు సొంత గనుల్లేవు అన్నారు. విశాఖ స్టీల్ప్లాంటుపూర్తి సామర్థ్యంతో నడిపించడానికి టిడిపి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని, విశాఖ స్టీల్ప్లాంట్ను రక్షించాలని, తొలగించిన కాంట్రాక్టుకార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా సమితి సభ్యులు దేవా, చలపతి, చంద్ర, క్రిష్ణప్ప, సంజీవ, మల్లికార్జున, రాధమ్మ, అలివేలమ్మ, మణి, నారాయణ,న చంద్ర, వెంకటరమణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా కార్యక్రమం

**నిమ్మనపల్లె, జూన్ 9 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నిమ్మనపల్లె తెలుగు హై స్కూల్ నందుప్రభుత్వ నూతనంగా ప్రవేశపెట్టిన యోగా కార్యక్రమాన్ని మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అమరనాథ్, ఎంపిడిఓ పరమేశ్వరరెడ్డి, మండలస్థాయి అధికారులు పాల్గొనగా టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జె.వెంకటేష్ పాల్గొన్నారు.

# ఆనంని కలిసిన ఆవుల దస్తగిరి యాదవ్

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 9 ప్రభాతవార్త :**



ఇడమడక గ్రామానికి విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కడప పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి యాదవ్(తిప్పిరెడ్డి పల్లె) కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి తో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలోని గోకుల్ నగర్ లో ఉన్న పాత శ్రీ కృష్ణ దేవాలయం బాధ్యతలను యాదవ వర్గానికి అప్పగించాలని,అలాగే ఆలయ అభివృద్ధికి సంబంధించిన విషయాలను ఆయనకు విన్నవించారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్కి తెలిపి దీనిని త్వరగతిన పరిష్కరించమని తెలిపారు. తమ సమస్యకు చొరవ చూపిన మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి గారికి కడప తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి యాదవ్(తిప్పిరెడ్డిపల్లె) ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అన్నదానికి రూ 44.95 వేలు విరాళాలు..

**చాపాడు, జూన్ 9,ప్రభాత వార్త:**



మండల పరిధిలోని అల్లాడుపల్లె గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంనకు చెందిన శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన సత్రము నందు అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుండి 44,952 రూపాయలు విరాళాలు వచ్చినట్లు ఆలయ ఉత్స వ కమిటీ ఛైర్మన్ పీవీ నారాయణ యాదవ్,ఆలయ ఈవో కె. శ్రీనివాసులు తెలిపారు. సోమవారం అన్నదాన సత్రంలో దాతలు కర్నూలు వాస్తవ్యులు దాచురి వినయ్ కుమార్ 20,001రూపాయలు, తొండూరు గ్రామ వాస్తవ్యులు అలవలపాటి ముకుంద రెడ్డి 10,116 రూపాయలు,అలవలపాటి గౌతమ్ రెడ్డి 10,116 రూపాయలు, ఇతర భక్తాదుల ద్వారా ఆ విరాళాలు వచ్చినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాసుపల్లె వీరారెడ్డి,గోసుల వీరారెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కురబలకోటలో మెగా యోగా కార్యక్రమం



భారత్ కళ్యాణ మండపంలో యోగాసనాలు నిర్వహిస్తున్న దృశ్యం

**కురబలకోట, జూన్ 9 ప్రభాతవార్త :**

కురబలకోట మండలం అంగళ్ళులోని భారత్ కళ్యాణ మండపంలో సోమవారం మండల లెవల్ మెగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించార. కురబలకోట ఎంపిడిఓ గంగయ్య ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి యోగా ప్రాముఖ్యతను గురించి వివరించారు. యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఎంపిడిఓ గంగయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో అంగళ్ళు సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్రెడ్డి, ఎంఈఓ-2 శ్రీనివాసులు, ఆర్ఐ బాలసుబ్రమణ్యం, గ్రామ సెక్రటరీలు రామప్పనాయుడు, శేషగిరికుమార్, రఘునాథ్, ఉదయ్కుమార్, వివిధశాఖలకు చెందిన గ్రామ సచివాలయ సిబ్బంది, వివిధశాఖల అధికారులు, ఆరోగ్య, అంగళ్ళువారి వెలుగు సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.

# ఎర్రసానిపల్లి టిడిపి అధ్యక్షుడిగా రామ్మూర్తి నాయుడు

**తంబళ్లపల్లె జూన్ 9 ప్రభాతవార్త :**



మండలం ఎర్ర సానిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రామ్మూర్తి నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ లు తెలిపారు. సోమవారం తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఎన్నికలో ఉపాధ్యక్షుడిగా విశ్వనాథరెడ్డి, కార్యదర్శిగా కృష్ణమూర్తి, కోశాధికారిగా సుధాకర్ తోబాటు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ జయ చంద్ర రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పంచాయతీలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రసానిపల్లి పంచాయతీ లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 సాధనకు అధికారులు కలసి రండి

**తంబళ్లపల్లె జూన్ 9 ప్రభాతవార్త :**



గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన స్వర్ణాంధ్ర 2047 సాధనకు ఆరు మండలాల అధికారులు కలసి రావాలని కోరారు. సోమవారం తంబళ్లపల్లెలో జరిగిన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన అధికారులతో ఫోన్లో మాట్లాడారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధర, ప్రతి ఒక్కరికి పని, మహిళలకు రక్షణతో పాటు స్వయం పతిపత్తి కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని తంబళ్లపల్లె నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు సైతం తంబళ్లపల్లె అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కలసి రావాలని కోరారు. ఇప్పటికే తంబళ్లపల్లి అభివృద్ధిలో అధికారుల పాత్ర మరువలేనని భవిష్యత్తులో సైతం ఇదే స్ఫూర్తితో అధికార యంత్రాంగం సమిష్టి కృషితో మరింత ప్రోత్సాహకరంగా సహకరిస్తే పార్టీలు, ప్రాంతాలకతీతంగా అభివృద్ధిలో అగ్రస్థానాన తంబళ్లపల్లెను నిలిపి ముఖ్యమంత్రికి కానుకగా ఇద్దామని ప్రోత్సహించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుకు నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం కుటుంబ సభ్యుడు తంబళ్లపల్లె అభివృద్ధి, సంక్షేమానికి అధికారులతో ఐకమత్యం, సమన్వయం తో ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించాలని ఇందుకు మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహకరిస్తానన్నారు.

# అదనపు విద్యుత్ చార్జీలతో సామాన్యుడిపై భారం

**మైదుకూరు, జూన్ 09, ప్రభాతవార్త:**



రాష్ట్రవ్యాప్తంగా సర్దుబాటు చార్జీల పేరుతో గత మూడు, నాలుగు సంవత్సరాల పెండింగ్ బిల్లుల పెరుతో సామాన్యుడిపై భారం పడుతుంది. అధికారంలో ఉన్న ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 15,480 వేల కోట్ల ప్రజలు నివసిస్తున్న ఇండ్లకు నూతన మీటర్లు ఏర్పాటు చేసి నెలరోజులలో వచ్చే విద్యుత్ బిల్లులో కాలిన విద్యుత్ చార్జీల కంటే అదనపు విద్యుత్ చార్జీల రూపంలో అధిక బిల్లులు వేశారని ఈబిల్లులు మైదుకూరు పట్టణ ప్రజలపై కూడా వేశారని వెంటనే అదనపు విద్యుత్చార్జీల విధానాన్ని తొలగించి ప్రజలను కాపాడాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ కోరారు.పట్టణ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో అదనపు విద్యుత్ ఛార్జీలు పై మైదుకూరు పట్టణవిద్యుత్ అధికారి ఏ.ఈ.రాంబద్రయ్య, కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం ఈ అదనపు చార్జీల విధానంపై చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి రైతు సేవా సమితి కడప జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

# బాల్ బ్యాడ్మింటన్ విజేత చెన్నై జట్టు

**పీలేరు, జూన్ 9 ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో మూడు రాష్ట్రాల టోర్నమెంట్లో చెన్నై జట్టు విజేతగా నిలిచినట్లు ఏపీ స్టేట్ బాల్ బ్యాడ్మింటన్ సెక్రటరీ బాలాజీ తెలిపారు. పీలేరులో సోమవారం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ జట్లు పోటీ పడగా చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్సిటీ టీమ్ విజేతగా నిలవగా, కర్ణాటక జట్టు ద్వితీయ స్థానం, చెన్నై ఎస్టీ. జోషఫ్ జట్టు తృతీయ స్థానం, గుంటూరు సౌత్సెంట్రల్ రైల్వేస్ జట్టు నాలుగో స్థానం లో నిలచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఉత్తమ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు..!

**ఎడ్యుకేషన్, జూన్ 9 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "షైనింగ్ స్టార్స్ 2025" అవార్డులు విద్యార్థుల ఉన్నత చదువులు, ఉజ్వల భవిష్యత్తుకు ప్రోత్సాహాన్ని అందిస్తాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం కడపలోని మాధవి కన్వెన్షన్ హాలులో.. 202425 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్2025 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రూ 20 వేల నగదు బహుమతి, సత్కారం చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల అభ్యసనం, కృషి, పట్టుదల ఆశయాలకు ఈ రోజు రెక్కలు వచ్చిన రోజు అని అభివర్ణించారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ఒక్కో ప్రతిభ ఉందని, ఆశయం ఏదైనా కావచ్చని, ఆ రంగంలో నిష్ణాతులుగా ఎదిగి ప్రపంచ చరిత్రలో మన పేరు లిఖించబడాలి అన్న ఆశయంతో.. ముందుకు సాగాలన్నారు. ఎమ్మెల్సీ ఎం.వి..రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... మనం ఎదుగుతూనే మన సమాజంలో తోటి వారి ఎదుగుదలను కూడా ఆకాంక్షించే.. మనస్తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజంలో ఇంకనూ అభివృద్ధి చెందాల్సిన వారు ఎంతో మంది ఉన్నారని, వారి బంగారు భవిష్యత్తుకు సహకారం అందించాలన్నారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... తల్లిదండ్రుల ఆశలను, కలలను సఫలీకృతం చేస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ షైనింగ్ స్టార్ 2025 ప్రోత్సాహక కార్యక్రమం.. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతోందన్నారు. వినూత్న ఆలోచనలకు చక్కటి వేదిక మనిషి మేథస్సు అని..




మనిషిగా ఆ మేథను మనం కలిగి ఉన్నామంటే ఎంతో అదృష్టవంతులం అని గుర్తు చేశారు. అనంతరం వైఎస్ఆర్ కడప జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 266 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 20వేలు చొప్పున మంజూరైన రూ. 53,20,000 ల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అతిథులతో కలిసి విద్యాశాఖ అధికారులు, విద్యాలకు అందజేశారు. అనంతరం ప్రశంసా పత్రాలు, మెడల్ లను జిల్లా కలెక్టర్, ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్, ఎమ్మెల్సీలు ఎం.వి. రామచంద్రారెడ్డి, బి.రాంగోపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ కో.అపరేటివ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ జయప్రకాష్ లు హాజరయ్యారు.

## విద్యార్థులకు ప్రతిభ అవార్డులు

**మైదుకూరు, జూన్ 09, ప్రభాతవార్త:**




లిటిల్ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు డి.శివ, నాగలక్ష్మి మరియు ఎస్.వెంకట కీర్తి లకు షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డు రావడం జరిగింది. 10 వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన మైదుకూరు లిటిల్ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు డి.శివ నాగలక్ష్మి (597/600), మరియు శీ.వెంకట కీర్తి(594/600),లకు షైనింగ్ స్టార్ (ప్రతిభ అవార్డులు) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అవార్డులను ప్రధానం ప్రకటించిన ఈ అవార్డు లను కడప జిల్లా కలెక్టర్ డాక్టర్. శ్రీధర్ చెరుకూరి మరియు జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్, జిల్లా ఎస్.పి,ఇ.జి. అశోక్ కుమార్ అదే విధంగా ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి మరియు రాంభూపాల్ రెడ్డి చేతుల మీదగా ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డు డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఎంపిక చేశారు. ఈ అవార్డు తో పాటు 20000 నగదు బహుమతి, మెడల్, అప్రిషియేషన్ సర్టిఫికెట్ అందుకున్నారు. స్కూల్ యాజమాన్యం, విద్యార్థులను అభినందించారు.

## గోవధకు పాల్పడ్డ వారిపై కేసు నమోదు

**మదనపల్లె క్రైమ్, జూన్ 9 ప్రభాతవార్త.**



మదనపల్లె మండలం సీటీఎం రోడ్డు లోని ఆరోగ్య వరం వద్ద ఆదివారం ఓ కోళ్ల ఫారంలో జరుగుతున్న గోవధ ను అడ్డుకొని పలువురి పై కేసు నమోదు చేసినట్లు మదనపల్లి డిఎస్పి మహేంద్ర తెలిపారు. సోమవారం డిఎస్పి విలేకరులతో మాట్లాడుతూ ఆరోగ్యవరం సమీపంలో ఒక్కోళ్ల ఫారంలో రోగత చేస్తున్నట్టు తమకు సమాచారం రావడంతో అక్క డికెళ్ళి అడ్డుకోవడం జరిగింది అన్నారు. అలాగే గోవాలకు సిద్ధంగా ఉన్న 11 ఆవులను రక్షించి పసినికొండలోని గోశాల కు తరలించినట్లు తెలిపారు. పోలీసుల విలీన సమయంలో గోవధ నిర్వాహకులు పరార్ కావడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మన్నారు. గోవధకు కారకులైన వారిని గుర్తించి త్వరలోనే అరెస్ట్ చేస్తామని తెలిపారు. కోళ్ల ఫారంలో గోవధ జరుగుతోందన్న సమాచారం అందగానే తమ సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని గోవులను రక్షించారని డీఎస్పీ వివరించారు. ఈ మేరకు గోవధపై ఇప్పటికే కేసు నమోదు చేశామని, దర్యాప్తు ముమ్మరంగా సాగుతోందని ఆయన స్పష్టం చేశారు. పశువులను ఎక్కడి నుంచి తెచ్చారు, ఈ ఘాతుకానికి ఎవరెవరు ఒడిగట్టారు అన్న విషయాలపై దర్యాప్తులో తేల్చి, బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు. కేసు నమోదు చేసినప్పటికీ గో సంరక్షణ సమితితో పాటు వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయవద్దని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, దోషులకు శిక్ష తప్పదని ఆయన భరోసా ఇచ్చారు.

## ఎంసెట్ ఫలితాల్లో ఎంజిఐటి విద్యార్థుల విక్టరీ



**కడప కార్పొరేషన్ జూన్ 9 ప్రభాతవార్త:**

ఇటీవల విడుదల అయిన ఎంసెట్ ఫలితాల్లో కడప లోని ఎంజిఐటి కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కోచింగ్ సెంటర్ లో ఈ ఏడాది 160 మంది విద్యార్థులు శిక్షణ పొందగా 100 శాతం ఫలితాలు సాధించి మంచి ర్యాంకులు సాధించినట్లు కోచింగ్ సెంటర్ చైర్మన్ గురు ప్రసాద్, వైస్ చైర్మన్ సుస్మిత పేర్కొన్నారు. సోమవారం కడప కోచింగ్ సెంటర్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు. తమ కోచింగ్ సెంటర్ లో ఎంసెట్ శిక్షణ తీసుకున్న ప్రతి విద్యార్థికి మంచి ర్యాంక్ వచ్చినట్లు స్పష్టం చేశారు. గత 10 సంవత్సరాలుగా కడపలో ఎన్నడు లేని విధంగా కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులను ఎంసెట్, పాలిసెట్, ఏపీ ఆర్ జెసి, నీట్, ఈ సెట్ లో శిక్షణ అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు చక్కటి వసతులతో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ హాస్టల్ సదుపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. తమ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన విద్యార్థులకు మంచి ర్యాంకులు రావడం సంతోషంగా ఉందన్నారు.

## ప్రతిభ అవార్డుకు పొన్నవోలు పాఠశాల విద్యార్థులు

**బద్వేలు, జూన్ 9(ప్రభాత వార్త):**

2025వ సంవత్సరం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాదించినందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే ఆ వార్డుకు గాను బద్వేలులోని పొన్నవోలు గోపిరెడ్డి పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే ప్రతిభ అవార్డు అయిన సైనింగ్ స్టార్ అవార్డుకు చక్రపాణి సుమహర్షిణి, బి. స్రవంతి లు ఎంపికయ్యారు. వీరికి సోమవారం కడపలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రము, నగదు మరియు జ్ఞాపికను అందజేసి విద్యార్థినిలను అభినందించారు. ముమ్ముందు వీరు మరింత ఉన్నత స్థానాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకు కారకులైన విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బందిని కలెక్టర్ అభినందించారు




## ప్రతిభ పురస్కారం అందుకున్న విద్యార్థులు




**పీలేరు జూన్ 9 ప్రభాతవార్త:**

తిరుపతి మార్గంలోని వివిఎస్ఎన్ సిద్ధార్థ విద్యార్థులు సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్.ఎస్.సి, విద్యార్థులకు ప్రకటించిన షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రంలో అట్టహాసంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన "షైనింగ్ స్టార్స్" అవార్డులను అన్నమయ్య జిల్లా కలెక్టర్ గ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా స్వీకరిస్తున్న మా VSN/ SVSN ఫ్యూచర్ సాఫ్ట్ పి. వెన్నెలస్నేహిత, ఎం. కార్తి కోరిడ్జి కె. జన్మత, కె. వైష్ణవి. ఈ అవార్డులు రావడం మాకెంతో గర్వకారణమని జు.శీ.వి. స్కూల్ కరస్పాండెంట్ మాధవి హర్షం వ్యక్తం చేసారు. మార్కులు సాధించినవిద్యార్థులు జిల్లా కలెక్టర్ నుంచి షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాన్ని అందుకుంది. వీఎస్ఎన్ సిద్ధార్థ కరస్పాండెంట్ మాధవి, మాట్లాడుతూ తమ విద్యార్థులు ప్రతిభ పురస్కారం అందుకోవడం తమకెంతో గర్వకారణమని అన్నారు. ఈ ప్రతిభా పురస్కారాలకు ఉపాధ్యాయుల కృషి కూడా ఉందని కరస్పాండెంట్ తెలిపారు.

## యాళి వాహనంపై శ్రీ వెంకటేశ్వరుడు.

**చిట్వేలి, జూన్ 9, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కేవస్ అగ్రహారం శ్రీభూనీళా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం నందు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం యాళి వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. మూల విగ్రహం కు అర్చకులు ప్రత్యేక పూజలు, అలంకారంతోపాటు స్వామివారికి ఏకాంత సేవ చేపట్టారు. స్థానిక యువత భక్తి పాటలతో కోలాటం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త వంశీయులు చెట్లూరు శేఖర్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని గ్రామస్తులు, భక్తులు ఆనందం వ్యక్తపరిచారు.

## ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాల్సిందే

**జమ్మలమడుగు, జూన్ 9, ప్రభాతవార్త:**

కడప జిల్లాలో కూటమి ప్రభుత్వం ఉక్కు పరిశ్రమ నిర్మాణాన్ని చేపట్టాల్సిందేనని ఏఐసీసీ సభ్యురాలు సుంకర పద్మశ్రీ డిమాండ్ చేశారు. సోమవారం కడప జిల్లా మైలవరం మండలం ఎం.కంబాలదిన్నెలో పర్యటించారు. 2018 లో స్టీల్ ప్లాంట్ కోసం చంద్రబాబు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. తామంతా రాహుల్ గాంధీ సైనికులమని, వలస వచ్చిన వారిని ఏమాత్రం పట్టించుకోమని మీడియాతో అన్నారు. తమకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే ముఖ్యమని వలసవాదులు గురించి పట్టించుకోమన్నారు. అన్నా చెల్లెల్లైన జగన్, షర్మిలారెడ్డి కుటుంబ కలహాలతో ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. తాము మాత్రం కడప ఉక్కు కోసం గట్టిగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ జిల్లాలో ఉక్కు పరిశ్రమ కోసం చంద్రబాబు, జగన్ పోటీ పడి శంకుస్థాపనలు చేసుకున్నారే తప్ప పనులు ప్రారంభించలేదన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్రంతో పోరాటం చేసైనా స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలైన మేము సైనికుల్లా పోరాడి కడప ఉక్కును సాధించుకుంటామన్నారు. ఇంత వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాము విజ్ఞప్తి చేశామని ఇక నుంచి హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు శ్రీరాములు, నజీర్ అహ్మద్, జమ్మలమడుగు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాముల బ్రహ్మానందరెడ్డి, కర్నూలు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు సుజాత, కాంగ్రెస్ నాయకులు సత్తార్, నజీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామాజిక సేవ స్పృహ అవసరం

**రాజంపేట అర్బన్, జూన్ 9 ప్రభాతవార్త.**

విద్యతోపాటు విద్యార్థులకు సామాజిక సేవ స్పృహ ఎంతో అవసరమని విశ్రాంత తాసిల్దార్, రాజంపేట హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు పలుకూరు వెంకటరమణ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అన్నమయ్య జిల్లా స్కౌట్ గైడ్ ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా 4 వ రోజు హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మానవతా విలువలు, దేశ భక్తి, సేవా భావం, సమాజాభివృద్ధి విషయాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. 12 మంది విద్యార్థులతో మాట్లాడించడం జరిగింది. విద్యార్థులు పర్యావరణం, దేశ భక్తి, విద్యార్థినులు నేడు సమాజ పరిస్థితిని బట్టి ఏ విధంగా నడుచు కోవాల,సమస్యలను ఏ విధంగా పరిష్కరించాల అనే విషయం మీద చక్కగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్కౌట్ గైడ్ కెప్టెన్ గోవిందమ్మ , హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు పి.వెంకట రమణ, టీ.సుబ్బారావు, కె .జితేంద్ర, కావ్య, అన్నమయ్య జిల్లా లోని వివిధ పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మాట్లాడిన వారికి బహుమతులు అందజేశారు.



## ప్రతిభా వార్డు అందుకున్న షేక్ అర్షియ




**లక్కిరెడ్డిపల్లి : జూన్ 09 ప్రభాత వార్త**

2025 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల ప్రథమ స్థానం 583 మార్కులు సాధించిన విశ్వ భారతి స్కూల్ విద్యార్థిని షేక్ అర్షియకు ప్రతిభ అవార్డు వరించింది. సోమవారం రాయచోటి సుధా ఈవెంట్స్ లో జరిగిన ప్రతిభా పురస్కారం కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ , మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం ల చేతుల మీదుగా 20000 నగదుతో పాటూ ప్రతిభ అవార్డు ప్రశంషా పత్రాన్ని అందుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని విశ్వ భారతి పాఠశాల డైరెక్టర్ ఆర్.రామచంద్రయ్య, కరెస్పాండెంట్ కె. రఘునాథరాజులు, విద్యార్థి తల్లిదండ్రులు ఖాదర్ వల్లి , మహబూబ్ జాన్ లు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 2015 నుంచి ప్రతిభా అవార్డులు అందచేస్తాన్నారని, అయితే ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా మా పాఠశాల నుంచి విద్యార్థులు ఎంపికవడం హర్షించ తగ్గ విషయమన్నారు.

## ఆర్టిపిపి రహదారి వెంబడి కంపచెట్లు

**ముద్దనూరు,జూన్ 09, ప్రభాతవార్త:**

మండలంలోని దూదేకుల నారాయణ పల్లె గ్రామం నుంచి కొసినేపల్లె, ఆర్టిపిపి రహదారికి ఇరువైపులా కంప చెట్లు పెరిగి ఎదురుగా వస్తున్న వాహనాలు కనపడక తరచూ రహదారిలో ప్రమాదాల బారిన పడుతున్నట్లు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిలో నిత్యం మండల ప్రజలు వారి సొంత పనుల నిమిత్తం ప్రొద్దుటూరు వంటి పట్టణాలకు వెళుతూ ఉంటారని, ఆర్టిపిపి కర్మాగార ఉద్యోగస్తులు కూడా నిత్యం ఇదే రహదారి గుండా ప్రయాణిస్తూ ఉండటం, కొసినేపల్లె గ్రామ రైతులు తమ పొలాలలోకి ఇదే రహదారి గుండా ప్రయాణిస్తూ ఉండటంతో ఇరువైపులా ఏపుగా పెరిగిన కంప చెట్ల చుట్టుముట్టి ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాన్ని గుర్తించలేక తరచూ ప్రమాదా లకు సంభవిస్తున్నాయి అని అటుగా ప్రయాణించే వాహనదారులు పేర్కొన్నారు. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించాలని కొసినేపల్లె గ్రామ ప్రజలు, ఆర్టీపీకి వెళ్లే ఆర్టీపిపీ కర్మాగార ఉద్యోగస్తులు, మండల ప్రజలు కోరుతున్నారు.



## ప్రతిభా వార్డు అందుకున్న నారాయణ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు



**బద్వేల్, జూన్,9 ప్రభాతవార్త**

స్థానిక తెలుగుగంగ కాలనిలో ఉండే నారాయణ ఒలంపియాడ్ పాఠశాల యందు 2024, 2025 విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మా నారాయణ విద్యార్థులు మార్కుల ప్రభంజనాన్ని సృష్టించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఫలితాలు తెచ్చుకున్న విద్యార్థులకు షైనింగ్ స్టార్ అనే పేరుతో ఇస్తున్నటువంటి ప్రతిభా పురస్కారాలకు మా పాఠశాల విద్యార్థులు సాయిరాం గణేష్ 591/600, గౌరీష్ 590/600, చరిష్మా 590/600. ఎంపికై కడప జిల్లా కలెక్టర్‌తో మెడల్ మరియు ప్రశంసా పత్రాన్ని అందుకోవడం చాలా సంతోషకరమని పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ తెలియజేశారు. నారాయణ పాఠశాల గత 13 సంవత్సరముల నుండి బద్వేల్ పట్టణంలో అత్యున్నతమైన ఫలితాలు సాధిస్తున్నందుకు నారాయణ విద్యాసంస్థల ప్రణాళికలు, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం చక్కని తోడ్పాటును అందించారని తెలియజేశారు. పాఠశాల ఏజీఎం నజీర్ అహ్మద్, ప్రిన్సిపల్ కిషోర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసించారు.

## అధికారుల యోగా కార్యక్రమం



**తంబళ్లపల్లె జూన్ 9 ప్రభాతవార్త :**

తంబళ్లపల్లె మండల కేంద్రంలో సోమవారం అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం స్థానిక జడ్పీ హైస్కూల్లో వందలాదిమంది ఏవో థామస్ రాజా, ఎంఈఓ నాగ సుబ్బరాయుడు, ఏఈలు సురేంద్ర, వినోద్ కుమార్, సుజాత, హరినాథ్, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప ల ఆధ్వర్యంలో యోగ ట్రైనర్ చేసిన యోగా విన్యాసాలను ప్రతి ఒక్కరూ అనుకరించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ నుండి వందలాదిగా తంబళ్లపల్లె పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. యోగ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, ఆరోగ్య శాఖ, వెలుగు, ఉపాధి హామీ, హౌసింగ్, సచివాలయ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రతిభ పురస్కారం అందుకున్న హృందా హాసిని

**పీలేరు జూన్ 9 ప్రభాతవార్త :**

పీలేరుకు చెందిన బి. హృందా హాసిని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాన్ని అందుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రకటించిన షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రంలో అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా 202425 విద్యా సంవత్సరంలో పీలేరు శ్రీ భువన విద్యాలయంలో 10వ తరగతి చదివి 576/600 మార్కులు సాధించిన పట్టణానికి చెందిన శ్రీదుర్గా గ్యాస్ ఏజెన్సీ అధినేత బి. అమరేంద్ర నాయక్, బి. నాగమణి భాయిల ద్వితీయ కుమార్తె బి. హృందా హాసిని గిరిజన విద్యార్థిని విభాగంలో జిల్లా కలెక్టర్ నుంచి షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాన్ని అందుకుంది. శ్రీ భువన విద్యాలయం కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపాల్ గుణలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థిని ప్రతిభ పురస్కారం అందుకోవడం తమకెంతో గర్వకారణమన్నారు.




జిల్లా కలెక్టర్ నుంచి ప్రతిభ పురస్కారాన్ని అందుకుంటున్న హృందా హాసిని

## అంధకారంలో జగనన్న కాలనీ నివాసులు

### పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న రహదారులు



**సిద్ధవటం జూన్,9 ప్రభాతవార్త**

జగనన్న కాలనీలో రహదారులు, రాత్రి వేళలో విద్యుత్ దీపాలు, లేక కాలనీ నివాసులకు ఇబ్బందులు తలెత్తాయి రాత్రి వేళల్లో విష పురుగులు సంచరిస్తున్నాయని కాలనీ గృహ నివాసులు ఆవేదన వ్యక్తం చేశారు మండలంలోని మాధవరం, గ్రామం, పెద్దపల్లి రెవిన్యూ,, పరిధిలోగత వైసీపీ పాలనలో, మిట్ట, కొండ, ప్రాంతాలలో జగనన్న కాలనీ పేరిట దాదాపు 280 మందికి పైగా నిర్వాహకులకు, లేఅవుట్లు మంజూరు చేశారు జగనన్న కాలనీలో నివాసం ఉన్న గృహ నిర్వాసులకు, రహదారులు, రాత్రి వేళలో విద్యుత్ దీపాలు లేక విష పురుగులు సంచరిస్తున్న మా సమస్యలు ఎవరు పట్టించుకోవడంలేదని జగనన్న కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు కాలనీలో పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయని తొలగింపు చర్యలు చేపట్టక దోమల బెడదతో విపరీతంగా ఉన్నాయని రాత్రి వేళలో ప్రమాద విపత్తు ఏమైనా జరిగితే108 అంబులెన్స్ వచ్చేదానికి కూడా రహదారులు సరిగా లేవని విద్యుత్ దీపాలు సమకూర్చాలని పలుసార్లు సంబంధిత అధికారులకు తెలిపిన సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు ఇప్పటికైనా జగనన్న కాలనీలో సమస్యలు పరిష్కారం చేయాలని కాలనీ, నివాసులు అధికారులను వేడుకున్నారు ఈ విషయంపై మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ వివరణ కోరగా జగనన్న కాలనీ నివాసుల సమస్యల పరిష్కారం కొరకై మంగళవారం ఆ ప్రాంతంలో పర్యటించి వివరాలు సేకరించి సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు.

## రేణుక ఎల్లమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**సిద్ధవటం జూన్,9 ప్రభాతవార్త**

మాచుపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ జగజ్జీని, రేణుక ఎల్లమాంబ అమ్మవారికి ఆదివారం, కుంకుమార్చన, అభిషేకాలు వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి సిద్ధవటం గ్రామ నివాసి అక్కిశెట్టి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేణుక ఎల్లమాంబ అమ్మవారిని కొలిచిన వారు ఆయురారోగ్యాలతో ఉద్యోగ వ్యాపారాలలో ఎంతో అభివృద్ధి చెందుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో బండారు రాజగోపాలయ్య దంపతులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్ ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బాల్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు నారపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి మల్లు వెంకటసుబ్బారెడ్డి ఎన్నారై చంద్ర విజయ్ పోలిశెట్టి శ్రీనివాసులు అక్కిసెట్టి నాగరాజు అక్కిశెట్టి మణికంఠ అమ్మవారి భక్తులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## త్వరలో ఆటోనగర్‌ను ప్రారంభిస్తాం

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, జూన్ 9 ప్రభాతవార్త :**

ఏన్నో ఏళ్ళుగా ప్రారంభానికి నోచుకోని ఆటోనగర్‌ను త్వరలోనే అందుబాటులోకి తెచ్చి ప్రారంభానికి చర్యలు తీసుకొంటానని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం రూరల్ మండలం వలసపల్లె వద్ద ఉన్న ఆటో నగర్‌ను ఎమ్మెల్యే ఏపిఐఐసి జిల్లా అధికారితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33ఎకరాల్లో ఆటోనగర్‌ను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుచే ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకొంటామన్నారు. ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న ఆటోనగర్ అందుబాటులోకి వస్తే పేద ప్రజల ఆటో కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆటోనగర్‌ను ప్రారంభిస్తే పట్టణంలో కాలుష్య నియంత్రణకూడా పూర్తిగా నియత్రించవచ్చునన్నారు. ఎమ్మెల్యేతో పాటు తహశీల్దార్, డిప్యూటితహశీల్దార్, విఆర్ఓ, ఆర్ఐలు, సర్వేయర్‌లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. మంగళవారం పెంచుపాడు గ్రామ రైతు సేవా కేంద్రం నందు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా వేరుశెనగ విత్తనకాయలు పంపిణీ చేయనున్నారు. 2025ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు ప్రభుత్వం పంపిణీ చేసిన వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేయనున్నారు.



ఆటోనగర్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే



రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
అన్నమయ్య జిల్లా
నందలూరు, ఓబులవారిపల్లె,
రైల్వేకోడూరు, రాయచోటి అర్బన్
కడప జిల్లా
మైదుకూరు అర్బన్, జమ్మలమడుగు అర్బన్,
మైలవరం, సికెదిన్నె, కొండాపురం
ఇంటర్వ్యూ తేదిలు : 09.06.2025 నుండి 15.06.2025 వరకు
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086